## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్ ఆదివారం 27 ఏప్రిల్ 2025 పేజీలు : 5 వెల : 2.00


### సమాజంలో ఉగ్రవాదం, అరాచకత్వానికి చోటు ఉండకూడదు

## ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్




**మన వార్త** ఉగ్రవాద కార్యకలాపాల్లో పాల్గొన్న వారిని, దేశ భద్రతను ఉల్లంఘించే వారిని ఇకపై విడిచిపెట్టదని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ భద్రత, సుపరిపాలన విధానం పూర్తిగా "జీరో టాలరెన్స్"పై ఆధారపడి ఉందని, అటువంటి అంశాలకు వారి స్వంత భాషలోనే సమాధానం లభిస్తుందని ఆయన స్పష్టం చేశారు. లఖింపూర్ ఖేరీలో జరిగిన ఒక కార్యక్రమంలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ "న్యూ ఇండియా ఎవరినీ ఇబ్బంది పెట్టదు, కానీ ఎవరైనా మా దేశానికి వ్యతిరేకంగా దుష్ప్రవర్తన చేస్తే, దానిని కఠినంగా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలి" అని అన్నారు. "మన సమాజంలో ఉగ్రవాదం, అరాచకత్వానికి చోటు ఉండకూడదు" అని కూడా పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం ఉగ్రవాదాన్ని నిర్మూలించే దిశగా వేగంగా ముందుకు సాగుతోందని యోగి ఆదిత్యనాథ్ అన్నారు. పహల్గామ్ దాడిని ఖండిస్తూ, "మతపరమైన గుర్తింపు ఆధారంగా అమాయక ప్రజలను లక్ష్యంగా చేసుకోవడం సహించరానిది. మహిళలను వితంతువులుగా చేయడం, వారి మతం గురించి అడిగిన తర్వాత వారిని చంపడం ఇండియాలో ఆమోదయోగ్యం కాదు" అని అన్నారు.జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోగా, అనేక మంది గాయపడిన కొన్ని రోజుల తర్వాత మోగి పై విధంగా స్పందించారు. ఈ దాడి తర్వాత, ఇండియా పాకిస్తాన్ మధ్య సంబంధాలలో మరోసారి ఉద్రిక్తత కనిపించింది. ఈ సంఘటన తర్వాత ఇండియా సింధు జల ఒప్పందాన్ని నిలిపివేయడంతో సహా అనేక కఠినమైన చర్యలు తీసుకుంది, పాకిస్తాన్ కూడా భారత విమానాలకు తన గగనతలాన్ని మూసివేస్తున్నట్లు ప్రకటించింది.






| S.No | Solar System Capacity | Total Project Cost (Customer To Pay Vendor) | DISCOM Feasibility Charges (Pay Online) | Govt. Subsidy (Will be credited to Customer A/C) | Effective Cost for Customer after Receiving Subsidy |
|---|---|---|---|---|---|
| 1 | 1 KW | ₹ 83,000/- | ₹ 2,950/- | ₹ 30,000/- | ₹ 55,950/- |
| 2 | 2 KW | ₹1,44,000/- | ₹ 2,950/- | ₹ 60,000/- | ₹ 86,950/- |
| 3 | 3 KW | ₹2,06,400/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 1,31,350/- |
| 4 | 4 KW | ₹2,59,600/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 1,84,550/- |
| 5 | 5 KW | ₹3,24,500/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 2,49,450/- |
| 6 | 6 KW | ₹3,89,400/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 3,14,350/- |
| 7 | 7 KW | ₹4,54,300/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 3,79,250/- |
| 8 | 8 KW | ₹5,19,200/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 4,44,150/- |
| 9 | 9 KW | ₹5,84,100/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 5,09,050/- |
| 10 | 10 KW | ₹6,49,000/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 5,73,950/- |


## సూర్యుని ప్రతాపానికి ప్రజలు ఉక్కిరిబిక్కిరి



**మన వార్త** తెలంగాణలోని పలు జిల్లాల్లో ఎండలు తీవ్రస్థాయిలో కొడుతున్నాయి. దీంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. అయితే నిన్న సాయంత్రం పలు జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసినప్పటికీ తీవ్ర ఉక్కపోతతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. గత రెండు వారాలుగా ఎండ తీవ్రతలు అధికంగా ఉండటంతో 30 మంది వరకు వడదెబ్బ కారణంగా ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తుంది. అలాగే మరో మూడు రోజుల పాటు రాష్ట్రంలో ఎండల తీవ్ర అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ముఖ్యంగా ఆదిలాబాద్, నిజామాబాద్ కరీంనగర్, హైదరాబాద్ ప్రాంతాల్లో ఈ ఎండల తీవ్రత అధికంగా ఉండటంతో పాటు వడగాల్పులు వీసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అధికారులు అలర్ట్ జారీ చేశారు. ఎండ తీవ్రత పెరగడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. అలాగే అవసరం అయితే తప్ప బయటకు వెళ్ళవద్దని ముఖ్యంగా ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎటువంటి బయట పనులు పెట్టుకోవద్దని సూచించిచారు. ఒకవేళ తప్పని పరిస్థితుల్లో వెళితే మాత్రం తగు జాగ్రత్తలు తీసుకొవాలని, నిత్యం శరీరానికి నీటిని అందించాలని, ముఖ్యంగా పండ్ల రసాలను తీసుకొవాలని తెలిపారు. అలాగే కాటన్(వైట్) వస్త్రాలను ధరించాలని సూచించారు. ఇదిలా ఉంటే నిన్న తెలంగాణ వ్యాప్తంగా 43 డిగ్రీల ఉష్ణోగ్రత కంటే ఎక్కువ నమోదు అయ్యాయి. అత్యధికంగా ఆదిలాబాద్ 44.6, నిజామాబాద్, 45, రామగుండం 43.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇదిలా ఉంటే రోజు తీవ్రమైన ఎండలతో పాటు.. పలు ప్రాంతాల్లో మోస్తారు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

## రజతోత్సవ సభ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ప్రత్యేక ఏర్పాట్లు



**మన వార్త** వరంగల్ ల్లో రజతోత్సవ సభ సందర్భంగా మహానగరం నలు దిశల్లో గులా బీ రంగుతో ముస్తాబవుతున్నది. బిఆర్ఎస్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 25 సంవత్సరాల రజతోత్సవ సభను పండుగ కార్యక్రమంగా ఘనంగా నిర్వహించేందుకు పార్టీ వరంగల్ ఉమ్మడి జిల్లా నేతలు అహర్నిశలు కృషి చేస్తున్నారు. 1,200 ఎకరాల్లో సభా సభ వేదికను ఏర్పాటు చేశారు. సభ వేదికపై 500 మంది కూర్చునేవిధంగా వేదికను సిద్ధం చేశారు. విఐపి గ్యాలరీకి లక్ష కుర్చీలను ఏ ర్పాటు చేశారు. సభకు 15 లక్షల మంది ప్రజలు హాజరయ్యేందుకు అవకాశం ఉందని నేతలు అభిప్రాయపడుతున్నారు. రాష్ట్రం నలుమూలల నుం డి భారీ ఎత్తున సభకు ఆహ్వానించేందుకు ఇప్పటి కే ముమ్మర ప్రచారం చేపట్టి ఇన్‌ఛార్జీలను నియమించి సభకు వచ్చేందుకు కావాల్సిన రవాణా ఏ ర్పాట్లు పూర్తి చేశారు. సభ నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని కార్యక్రమాలు పూర్తిచేశారు. ఈ బహిరంగ సభలో సభా వేదికకు 300 ఎకరాలు, సభాస్థలికి 900 ఎకరాలు పార్కింగ్‌కు 800 ఎకరాల స్థలాలు కేటాయించి, అందుకు సంబంధించిన ఏర్పాటు పూర్తి చేశారు. వచ్చిన విఐపిలతోపాటు ప్రజలకు గ్యాలరీల వారీగా కు ర్చీలను ఏర్పాటు చేస్తున్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net

MANA VAARTHA


### ఏపీ,తెలంగాణలో 14 ప్రదేశాలను హై-అలర్ట్ జోన్‌లు

## యావత్ భారతదేశం అలర్ట్



**మన వార్త** పహాల్గామ్ లో జరిగిన ఉగ్ర దాడి తర్వాత యావత్ భారతదేశం అలర్ట్ అయింది. ముందస్తు జాగ్రత్తగా పలు ప్రాంతాల్లో అధికారులు ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు.ఏపీ,తెలంగాణలో 14 ప్రదేశాలను హై-అలర్ట్ జోన్‌లు గా గుర్తించారు.ఇవి వెంటనే, తదుపరి నోటీసు వచ్చే వరకు అమలులోకి వస్తాయి. మెరుగైన భద్రతా చర్యలను నిర్ధారించడానికి రాత్రి నాటికి ప్రత్యేక ఆక్టోపస్ (కౌంటర్ టెర్రరిస్ట్ ఆపరేషన్స్ ఆర్గనైజేషన్) బృందాలు ఈ ప్రాంతాల్లో మోహరించారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ - హైదరాబాద్,రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం - హైదరాబాద్,తిరుమల, అలిపిరి - తిరుపతి,రైల్వే స్టేషన్ - విశాఖపట్నం,రామకృష్ణ బీచ్ - విశాఖపట్నం,రైల్వే స్టేషన్ - విజయవాడ,కూకట్‌పల్లి - హైదరాబాద్,నాంపల్లి - హైదరాబాద్,మహాత్మా గాంధీ బస్ స్టేషన్ - హైదరాబాద్,ట్యాంక్ బండ్ - హైదరాబాద్,జగదాంబ జంక్షన్ - విశాఖపట్నం,పండిట్ నెహ్రూ బస్ స్టేషన్ - విజయవాడ,ఎం.జి. రోడ్ - విజయవాడ పౌరులు అవసరమైతే తప్ప ఈ ప్రాంతాలను సందర్శించకుండా ఉండాలని సూచించారు. ఈ ప్రదేశాలకు ప్రయాణించడం అనివార్యమైతే, వ్యక్తులు అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అధికారులు తెలిపారు.

# సన్న వడ్ల సేకరణకు రైస్ మిల్లులు సిద్ధం..



**-కలెక్టర్ సందీప్ కుమార్ ఝా....**

**వేములవాడ , ఏప్రిల్ 26 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

జిల్లాలో సన్న వడ్లు పండించిన రైతుల ధాన్యం సేకరించేందుకు రైస్ మిల్లర్లు సిద్ధంగా ఉన్నారని

కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో సన్న వడ్లు పండించిన రైతులు తమ గ్రామంలోని కొనుగోలు కేంద్రాల్లో సరైన తేమశాతం తో విక్రయించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని 18 రైస్ మిల్లులు సన్న వడ్లు సేకరించేందుకు సిద్ధంగా ఉన్నారని కలెక్టర్ వెల్లడించారు. సరైన ప్రమాణాలతో సన్నవడ్లు విక్రయించి రైతులు ప్రభుత్వమిచ్చే బోనస్ పొందాలని సూచించారు.

# బిఆర్ఎస్ పార్టీ రజోత్సవ సభ విజయవంతం చేయాలని..



**-బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు కొమిరె వెంకట సాయి గౌడ్...**

**వేములవాడ , ఏప్రిల్ 26 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరిగే, బిఆర్ఎస్ పార్టీ రజోత్సవ సభకు ఉద్యమ స్ఫూర్తితో, ప్రజలు, గులాబీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని, బిఆర్ఎస్ పార్టీ వేములవాడ అర్బన్ మండలం యువజన నాయకులు కొమిరె వెంకట సాయి గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత పది సంవత్సరాల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేసింది, అన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో చదివిద్దాం మనబడిని కాపాడుకుందాం



**-నార్సింగి...**

**(మన వార్త ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 26**

ప్రభుత్వ పాఠశాలను కాపాడుకునేందుకు నర్సింగ్ మండలంలోని శేరిపల్లి గ్రామస్తులు నడుం బిగించారు. శనివారం నార్సింగి మండలంలోని శేరిపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని కోరుతు ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు ఇంటింటికి తిరుగుతూ అభ్యర్థించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వీరెందర్ మాట్లాడుతూ గుణాత్మక విద్య, నాణ్యమైన విద్యను అందించేందుకు తాము కట్టుబడి ఉన్నామని హమి ఇచ్చారు. ప్రయివేటు పాఠశాలల్లో కన్న నాణ్యతతో కూడిన విద్యతో పాటు డిజిటల్ విద్యను అందించనున్నట్లు తెలిపారు. తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలో చేర్పించినట్లయితే ఆర్థిక భారం కూడా పడుతుందని ప్రైవేట్ పాఠశాలలో నాణ్యమైన విద్యాబోధన అందదని మన ఊరిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతో పాటు భోజనాన్ని అందించడం జరుగుతుందని ఆయన అన్నారు,ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ తాళ్ళ స్వప్న, హెచ్ఎం వీరెందర్, ఉపాధ్యాయులు జగన్, రాజు, లింగం , మాజీ సర్పంచ్ చెప్యాల మల్లేశం, జమాల్పూరి రమేష్, మాజీ ఉపసర్పంచ్ బాలాజీ, రమేష్, గ్రామ పెద్దలు సంధి గారి చంద్రంగౌడ్, లక్ష్మి నర్సింహులు, జంగం స్వామి, శ్రీరామ్ యాదగిరి పాల్గొన్నారు.

# వ్యవసాయం పై యువ రైతులకు మెలుకువలు



**-సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం ఉత్తమం: ఆదర్శ రైతు గాదె నర్సిరెడ్డి...**

**బూర్గంపాడు /మనవార్త**

బూర్గంపాడు మండలం సోంపల్లి గ్రామ ఆదర్శ రైతు గాదే నర్సిరెడ్డి ఆధ్వర్యంలో మణుగూరు డివిజన్ అగ్రికల్చర్ ఏడి తాతారావు నేటి యువ రైతులకు వ్యవసాయ సాగుపట్ల మెలకువలు తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో అత్యధికంగా సాగు చేస్తున్న వరి సాగులో పాటించాల్సిన సేంద్రీయ పద్ధతులను క్లుప్తంగా యువ రైతులకు వివరించారు. ఏదైతే పంట రైతులు సాగు చేస్తున్నారో వరి, పత్తి,మిర్చి మొదలగు పంటలు వాటి కాలపరిమితి అయిపోయాక వచ్చిన పంటను రైతు సేకరించి , మిగిలిన కాండం, కొయ్యలను రైతులు అవగాహన లేక కాల్చి వేయడంతో ప్రకృతి కలుషితం అవటం కారణంగా మానవ మనుగడకు అంతరాయం ఏర్పడుతుందని అన్నారు. రైతులు తెలుసుకోదగిన విషయం వరి కోయ్యలను మురగ దమ్ము చేయటం ద్వారా భూసారం పెరిగి రైతు విత్తిన పంటలకు తెగుళ్లు చీడపీడలను తట్టుకునే బలం చేకూరుతుందన్నారు. రైతు వరి పొలంలో కలుపు కూడా గట్టుల మీద వేయకుండా వరి పొలంలోనే కాలుతో తొక్కాలని అలా తొక్కడంతో ఆ యొక్క గడ్డి ఎరువుగా మారి రైతుకు మేలు చేస్తుందన్నారు. ప్రపంచ మార్కెట్లో ఆదరణ పొందుతున్న కొన్ని కొత్త రకాలను యువ రైతులకు సాగు చేయవలసిందిగా సూచించారు. అత్యంత ఆదరణ పొందుతున్న ములగ సాగు గురించి ఆయన ప్రత్యేకంగా వివరించారు. మానవునికి కావలసిన పోషకాలు మెండుగా ఉన్నటువంటి ములగ ఆకు, కాయతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని ములగ సాగు నిర్లక్ష్యం చేయడం ద్వారా మానవుని ఆయుష్షు తగ్గుతుందని అనేక రోగాల బారిన పడి చిన్న వయసులోనే మృతి చెందుతున్నారని వ్యాఖ్యానించారు. అంతేకాకుండా కొర్రమీను మరియు పామాయిల్ సాగు దాని ప్రాముఖ్యతను కూడా రైతులకు వివరించారు అత్యంత ఆదరణ ఉన్న పంటలను సాగు చేయడంతో రైతులు మేలైన దిగుబడులు సాధించి దేశానికి ఆదర్శంగా నిలవాలని రైతులను కోరారు. ఈతరం యువత సాఫ్ట్వేర్ ఉద్యోగాల పేరుతో విదేశాలకు వెళ్లి 20వేల నెల వారి జీతం కోసం కన్న తల్లిదండ్రులను వదిలిపెట్టి వెళ్లడం సిగ్గుచేటని అన్నారు ఒక ఎకరం భూమి సాగుచేస్తూ కన్న తల్లిదండ్రుల ఆలనా పాలన చూసుకుంటూ స్వదేశంలో ఉంటూ నలుగురికి ఆదర్శంగా ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆదర్శ రైతు గాదే నర్సిరెడ్డి, మొరంపల్లి బంజర మాజీ ఉపసర్పంచ్ కైపు లక్ష్మీనారాయణ రెడ్డి, బత్తుల కొండారెడ్డి, వ్యవసాయ అధికారులు (ఏవో )శంకర్, (ఏ ఈ ఓ )సరిత మరియు రైతులు పాల్గొన్నారు.

# నిర్దేశిత సమయంలో టి.జి.ఐ.పాస్ అనుమతులు జారీ చేయాలి



**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ....**

**-వేములవాడ , ఏప్రిల్ 26 (మన వార్త ప్రతినిధి నందు రావు)....**

జిల్లా పరిశ్రమల ప్రమోషన్ కమిటీ,జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించిన జిల్లా కలెక్టర్, జిల్లాలో త్వరగా పరిశ్రమలు స్థాపించి యువతకు ఉపాధి కల్పించేందుకు టిజిఐపాస్ కింద వచ్చిన దరఖాస్తులను నిర్దేశిత సమయంలో జారీ చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంభందిత అధికారులను ఆదేశించారు.శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించి పరిశ్రమల స్థాపన, టి.ఎస్.ఐ పాస్, టి - ప్రైడ్ పై సంభందిత అధికారులతో సమీక్షించారు.జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, జిల్లాలో టీజి ఐపాస్ విధానం అమలవుతున్న తీరును ఆరా తీశారు. జిల్లాలో పరిశ్రమల అనుమతుల దరఖాస్తులను సకాలంలో జారీ చేయాలని కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. జిల్లాలో నూతన పరిశ్రమల స్థాపనకు సంబంధించి వచ్చిన 27 ప్రతిపాదనలలో 21 ప్రతిపాదనలకు వివిధ శాఖల వారు జారీ చేసిన అనుమతులను కలెక్టర్ సమీక్షించారు. పెండింగ్ లో ఉన్న 6 ప్రతిపాదనలు సైతం తక్షణమే సమీక్షించి వెంటనే అనుమతులు జారీ చేయాలని , జారీ చేసిన అనుమతులు ఆన్ లైన్ లో ప్రతిభంబించేలా చూడాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో టీ - ప్రైడ్ పథకం క్రింద మంజూరు చేసిన 42 యూనిట్లు ఫైల్స్ సంపూర్ణ వివరాలు అందించాలని అన్నారు. టీ ప్రేడ్ క్రింద అందించిన ట్రాక్టర్లను గతంలో అక్రమ ఇసుక రవాణాకు వాడుతున్నారని, భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా చూడాలని అన్నారు. పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ అక్రమ ఇసుక రవాణా కేసులు ఏ ట్రాక్టర్ల పైన ఉన్నాయ్, వాటికి ట్రీ ప్రైడ్ కింద ఏదైనా సబ్సిడీ ప్రతిపాదన చేశామా పరిశీలించి నివేదిక అందించాలని అన్నారు. ఈ సమావేశంలో జి.ఎం. పరిశ్రమల శాఖ టి.హన్మంత రావు, టిజిఐఐసి జోనల్ మేనేజర్ మహేశ్వర్, ట్రాన్స్పోర్ట్ అధికారి లక్ష్మణ్, ఈడి ఎస్సీ కార్పొరేషన్ డి.స్వప్న, ఇతర శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట




**-గజ్వేల్ డివిజన్ కు 14 రోటోవేటర్లు మంజూరి...**

**-50 శాతం సబ్సిడీపై మహిళా రైతులకు పంపిణీ...**

**- సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మాజీ శాసన సభ్యులు నర్సారెడ్డి...**

**- గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి...**

**గజ్వేల్ ఏప్రిల్ 26 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

రైతు సంక్షేమానికి కాంగ్రెస్ సర్కార్ పెద్దపీట వేస్తున్నట్లు డిసిసి అధ్యక్షులు తూ%శీ%కుంట నర్సారెడ్డి, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, గజ్వేల్ ఏడిఏ బాబు నాయక్ లతో కలిసి మండల పరిధిలోని 9 మంది మహిళా రైతులకు రోటోవేటర్లు పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గజ్వేల్ డివిజన్ పరిధిలో 14 రోటోవేటర్లు మంజూరి కాగా, వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద 50 శాతం సబ్సిడీ అందజేస్తున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా మహిళా రైతులను ప్రోత్సహించే క్రమంలో ప్రత్యేక దృష్టి సారించి ఈ పథకాన్ని వర్తింపజేస్తున్నట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో ఉత్పాదకతను పెంచడానికి వ్యవసాయ యంత్రాల ప్రాముఖ్యత ఎంతో ఉంటుండగా, ఈ అవకాశాన్నీ రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అయితే వ్యవసాయ రంగంలో నూతన సాంకేతిక పరిజ్ఞానం అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటూ కూలీల కొరత అధిగమించడం, అధిక దిగుబడులు సాధించడం లక్ష్యంగా ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. అంతేకాకుండా రైతులు పండించిన ప్రతి పంటను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుండగా, రబీ సీజన్ దృష్టిలో పెట్టుకొని అవసరమైన ప్రతిచోట వరి ధాన్యం కేంద్రాలను ఏర్పాటుచేసి మద్దతు ధర కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి నాగరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అక్కారం యాదగిరి, నాయకులు సుఖేందర్ రెడ్డి, జగదేవపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, నక్క రాములు గౌడ్, గుంటుకు శ్రీనివాస్, రేగోండ గౌడ్, జహీర్, ఎక్బల్, రమేష్ గౌడ్, శివారెడ్డి, వూడే%శీ% శ్రీనివాస్ రెడ్డి, నేత నాగరాజు, శ్రీగిరిపల్లి కుమార్, దప్పు గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# వర్గల్ క్షేత్రంలో వైభవంగా శని త్రయోదశి మహోత్సవం



**-వైభవంగా శని త్రయోదశి మహోత్సవం**

**గజ్వేల్ ఏప్రిల్ 26 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

వర్గల్ క్షేత్రంలో... వైభవంగా శనిత్రయోదశి మహోత్సవాన్ని నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక చైర్మన్, బ్రహ్మశ్రీ, యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేద పండితులు శ్రీ శనైశ్చరుడికి తైలాభిషేకం చేసి మహోత్సవానికి అంకురార్పణ చేశారు. ఈ సందర్భంగా కుంభం, మీనం, మేషం, ధనుస్సు, సింహ రాశుల వారు క్షేత్రానికి పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారికి తైలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు మహా ప్రసాదం అందజేశారు.

# లబ్ధిదారునికి సీఎంఆర్ఎఫ్ అందజేసిన కాంగ్రెస్ నాయకులు



**-నార్సింగి**

**(మన వార్తా ప్రతినిధి నరేందర్) ఏప్రిల్ 26**

లబ్ది దారుడి కి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మెదక్ జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షుడు జంగర్ల గోవర్ధన్ శనివారం అందజేశారు. నార్సింగ్ మండలంలోని శేరిపల్లి గ్రామానికి చెందిన పోకల శ్రీశైలం ఇటీవల అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందాడు. సిఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోగా ఆయనకు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారం తో చెక్కు మంజూరు కాగా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు గోవర్ధన్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి లబ్ధి దారుడి కి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా గోవర్ధన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ, ఎమ్మెల్యే రోహిత్ ఎల్లప్పుడూ ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తారని, పూర్తి సహాయ సహకారాలు అందిస్తారని అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఒక వరం లాంటిదని, ఆయన అన్నారు ఈ సందర్భంగా చెక్కును మంజూరు చేయించి నందుకు శ్రీశైలం ఎమ్మెల్యే కు, సహాయ సహకారాలు అందించిన గోవర్ధన్, కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తాళ్ల కృష్ణా గౌడ్, గజవెల్లి లక్ష్మీ నరసింహులు, తాళ్ల చిన్న కృష్ణ గౌడ్, శ్రీరామ్ భరత్, శ్రీరామ్ మల్లేశం, జయరాం గౌడ్, అశోక్ గౌడ్, సత్తయ్య, యూత్ నాయకులు సంధిగారి బాలకృష్ణ గౌడ, చేప్యాల బాబు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి...



**ఇల్లంతకుంట ఏప్రిల్ 26 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):** మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తన పీఏ పెద్దూరి శ్రీనివాస్ వారి తల్లి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ శనివారం రోజున ఇల్లంతకుంట మండలం కందికట్కూరు గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగడ సానుభూతి వ్యక్తం చేసి,వారి పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పి వైస్ చైర్మన్ సిద్ధం వేణు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చింతపల్లి వేణు రావు, సెస్ డైరెక్టర్ రవీందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ తూటి పర్శారం,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ర్యాగళ్ళ శ్రీనివాస్,బిఆర్ఎస్ నాయకులు పొన్నం శేఖర్,దొమ్మటి మహేష్,చెక్కిళ్ళ ఎల్లయ్య,దొమ్మటి శ్రీనివాస్,సావనపెల్లి పర్శారం,న్యాత చంద్రయ్య జనగం జీవన్,నర్సయ్య,కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 28 న ప్రజావాణి కార్యక్రమం రద్దు..



**-నేడొక ప్రకటనలో వెల్లడించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఎప్రిల్ / 26 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూ భారతి "ఆర్.ఓ.ఆర్" చట్టం పై అవగాహన సదస్సులు గ్రామాలలో విస్తృతంగా నిర్వహిస్తున్నందున ఈ నెల 28 వ తేదీన నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా రద్దు చేయడం జరిగిందని , ప్రజలు గమనించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా లోని ప్రజలంతా గమనించి , ఫిర్యాదులు ఇచ్చేందుకు కలెక్టర్ కార్యాలయానికి రాకూడదని , అధికారులకు సహకరించాలని కోరారు.

## భూమి ఉన్న ప్రతి రైతుకు భూ భద్రత కల్పిస్తాం...



**-ఆధార్ కార్డు మాదిరిగానే భూధార్ కార్డుల పంపిణీ...**

**-భూ సమస్య ఉన్న ప్రతి రైతుకు శాశ్వత పరిష్కారం...**

**-సామాన్య రైతుకు అర్థమయ్యేలా భూభారతి పోర్టల్ ఆవిష్కరణ...**


**-ప్రతి రైతుకు భూ భద్రత కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం...**

**-భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఎప్రిల్ / 26 / మన వార్త జిల్లా ప్రతినిధి**

భూమి ఉన్న ప్రతి రైతుకు భూ భద్రత కల్పించడమే ప్రధాన ధ్యేయంగా భూ భారతి చట్టాన్ని ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. భూ సమస్య ఉన్న ప్రతి రైతుకు శాశ్వత పరిష్కారం చూపుతాం. సామాన్య రైతుకు అర్థమయ్యేలా భూ భారతి పోర్టల్ ఆవిష్కరణ. రైతాంగానికి భరోసా నిస్తూ , భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం భూ భారతి చట్టం రూపొందించడం జరిగిందని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శని వారం రోజు బీబీనగర్ మండల కేంద్రంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భూ భారతి అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ హనుమంతరావు , రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి లతో కలిసి భూ భారతి అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. భూ భారతి భూ సమస్య పరిష్కారానికి మంచి చట్టం అని , రెవెన్యూ అధికారులకు కూడా భూ భారతి చట్టం ద్వారా ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ఈ చట్టం సులభతరంగా న్యాయ బద్ధంగా ఉ ఒదన్నారు. ధరణిలో అప్పీల్ వ్యవస్థ లేదని , నేరుగా కోర్ట్ కు మాత్రమే వెళ్ళవలసి వచ్చేదన్నారు. ఇప్పుడు భూ భారతి చట్టం ద్వారా రెండుఅంచెలు అప్పీల్ వ్యవస్థ ఉండడం ద్వారా సమస్యలు సత్వరమే పరిష్కార మవు తాయన్నారు. భూ సమస్య ఉన్న ప్రతి పేద కుటుంబానికి భూ భారతి చట్టం ద్వారా తగిన న్యాయం జరుగుతుందని , రెవెన్యూ శాఖ సిబ్బంది గ్రామాలలో భూ సమస్య దరఖాస్తులు స్వీకరించడమే కాకుండా పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తారన్నారు. ఇకపై భూముల సర్వే నెంబర్లు నమోదు చేయడమే కాకుండా , సర్వేయర్ తో హద్దులు ఏర్పాటు చేయించి మ్యాపులతో సహా భూ రికార్డులలో నమోదు చేస్తూ , కంప్యూటరీకరణ చేస్తామని , భూ భద్రత కై ప్రతి సంవత్సరం డిసెంబర్ మాసంలో సంబంధిత భూ రికార్డులను భద్ర పరుస్తామన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలు ఇకపై ఉండవన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కృష్ణ రెడ్డి , సంబందిత అధికారులు , రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి ద్వారా రైతుల భూసమస్యలుపరిష్కరించాలని కలెక్టర్ కు గంప వెంకటేష్ వినతిలి



**ఏప్రిల్ 26 మన వార్త ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం 2025 ప్రకారం సన్నా చిన్నకార రైతుల భూ సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతూ డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా కోరారు. ఆమనగల్లులో నిర్వహించిన భూభారతి రైతు అవగాహన కార్యక్రమంలో గంప వెంకటేష్ గుప్తా ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రైతన్నలకు సంబంధించి భూ సమస్యలు పరిష్కారానికి గ్రామాలలో జూన్ నుంచి నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల ద్వారా అవగాహన కల్పించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా గ్రామాలలో ఎక్కువగా గతంలో నిర్వహించిన హద్దుల ద్వారా సర్వేలకు సంబంధించి సమస్యలు ఉన్నాయని వాటిపై దృష్టి పెట్టి పరిష్కరించాలని ఆయన కలెక్టర్ సి.నారాయణరెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. సమస్యను విన్న కలెక్టర్ గంప వెంకటేష్ గుప్తాను అభినందించి వాటి పరిష్కారానికి కొత్తగా సర్వేలనునియమించనున్నట్లు తెలిపారు. అనంతరం గంప వెంకటేష్ గుప్తాను కలెక్టర్ నారాయణరెడ్డి, ఆర్ డి ఓ జగదీశ్వర్ రెడ్డి మండల అధికారులు సన్మానించి అభినందించారు.

## పలు సీసీ రోడ్లకు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ శంకుస్థాపన



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 26 (వాన వార్త ప్రతినిధి)** శేరిలింగంపల్లి డివిజన్ లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా రూ. 2 కోట్ల 31 లక్షల అంచనా వ్యయంతో శేరిలింగంపల్లి డివిజన్ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన,పాపిరెడ్డి నగర్, పాపిరెడ్డి నగర్ సబ్ స్టేషన్ రోడ్డు, రాజీవ్ గృహకల్ప, మస్జీద్ బండలలో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికపూడి గాంధీ, శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా వారు,మాట్లాడుతూ,శేరిలింగంపల్లి డివిజన్ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్ళేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని కాంగ్రెస్ పాలనలో క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికి దీక్షుచిగా మారిందన్నారు,అనంతరం మస్జీద్బండలో ఎమ్మెల్యే తో కలిసి పాదయాత్ర నిర్వహించి ప్రజలతో మాట్లాడి వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బస్తీల్లో, కాలనీల్లో విస్తృతంగా పాదయాత్రలు చేపడుతున్నట్లు కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్, డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, పాపిరెడ్డినగర్ అధ్యక్షులు బద్దం కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, వార్డ్ మెంబర్ శ్రీకళ వెంకటేష్వర్లు, వార్డ్ మెంబర్ రాంబాబు, సీనియర్ నాయకులు లింగరెడ్డి, బస్వయ్య, కోదండరాం, పద్మారావు, రమేష్, వేణుగోపాల్ రెడ్డి, రమణయ్య, ప్రభాకర్ రెడ్డి, శేఖర్, సుధాకర్ రెడ్డి, రవీందర్, మల్లేష్ యాదవ్, మల్లేష్ గౌడ్, మేడ్చల్ రాము, శశాంక్, కుటుంబరావు, పవన్, శాంతరావు, రవి, నయీమ్, చిన్న, దానయ్య, రాజు, కుమార్, మహిళా నాయకురాళు కుమారి, సుధారాణి, లక్ష్మి, రోజరాణి, జయ, గౌసియా, ఫాతిమ, జయమ్మ, లక్ష్మి, వెంకటమ్మ, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

## బిబినగర్ మండల కేంద్రంలో జైబాపు జైభిమ్ జైసంవిధాన్...

**-రాజ్యాంగ పరిరక్షణకై పాదయాత్ర...**

**-పాల్గొన్న భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి...**




**యాదాద్రి భువనగిరి జిల్లా ఎప్రిల్ / 26 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ఏఐసీసీ , టీపీసీసీ ఆదేశాల మేరకు శనివారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా బీబినగర్ మండల ఎమ్మార్వో కార్యాలయం నుండి గ్రామ పంచాయితీ వరకు జై-బాపు , జై-భీమ్ , జై-సంవిధాన్. రాజ్యాంగ పరిరక్షణకై పాదయాత్రలో పాల్గొన్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ , అంబేద్కర్ లను గౌరవించు కోవాలని , రాజ్యాంగాన్ని పరి రక్షించాలని , దేశంలో బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని అవమానిస్తూ , కించపరుస్తూ , వ్యవస్థలన్నిటిని నిర్వీర్యం చేస్తూ , అప్రజాస్వామిక నిర్ణయాలు తీసుకుంటున్న బిజేపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఈ కార్యక్రమంలో పాల్గొని పార్టీ ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలని దిశ నిర్దేశం చేశారు. భువనగిరి నియోజక వర్గంలోని ప్రతి గ్రామంలో పాదయాత్రలు చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు.. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి స్వాతంత్ర్య పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు , స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని , రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు అందించిన అభివృద్ధి , సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీబీనగర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీవారికి వసంతోత్సవ సేవ

**-చూడతరమా స్వర్ణగిరీశున్ని నిత్య కళ్యాణ మహోత్సవం...**



**యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ / 26 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి తిరుమల శ్రీ స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో శనివారం రోజు ఉదయం సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. నేటి ఉదయం 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్ధమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్ప మాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారుఉదయం 7 గంటలకు స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు.స్వర్ణగిరి దివ్యక్షేత్రం లో శ్రీ అష్టలక్ష్మి మండపంలో శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పంచామృతములు , పసుపు , సుగంధ ద్రవ్యాలతో వసంతోత్సవ సేవను శోభాయ మానంగా నిర్వహించడం జరిగింది. అనంతరం అర్చక స్వాములు కర్పూర మంగళహారతులను సమర్పించారు. అనంతరం మన్యు సూక్త హెూమాన్ని నిర్వహించారు. ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాల మంగళ వాయిద్యాల నడుమ ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 4500 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం స్వామివారిని మాడ వీధులలో విహరిస్తూ భక్తుల గోవింద నామాలతో తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారు జాజ్వల్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమివ్వగా ఆలయ అర్చకులు వేదమంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివారికి మంగళహారతులను సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

## మృతిచెందినకుటుంబాలకు అండగాజెనిగల యువ నాయకుడు మహేష్ యాదవ్



**ఏప్రిల్ 26 మన వార్త ప్రతినిధి.**

**మూడుకుటుంబాలకు 15వేల రూపాయలు ఆర్థిక సాయం**

రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఎక్కయిపల్లి గ్రామంలో ఈర్ల పల్లి రోషమ్మ భర్త బాలయ్య అనారోగ్యంతో మృతి చెందింది ఈ విషయం తెలుసుకున్న బీ ఆర్ఎస్ పార్టీ యువ నాయకులు జెనిగల మహేష్ యాదవ్ మృతురాలు కుటుంబసభ్యులనుపరామర్శించి తన వ్యక్తిగతంగా కుటుంబ సభ్యులకు 5000 వేల రూపాయలు ఆర్థిక సాయంఅందించారు. అదేవిధంగా రమావత్ అంజి వాళ్ళ అమ్మ అనారోగ్యంతో మృతి చెందారు కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు అనంతరం గ్రామంలో ఎండి ఉస్మాన్ భార్య అనారోగ్యంతోమృతిచెందింది. ఆకుటుంబాన్ని కూడా 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. అదేవిధంగా మూడు కుటుంబాలకు 5000 చొప్పునమూడుకుటుంబాలకు 15000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు ఈ సందర్భంగాఆయనమాట్లాడుతూగ్రామంలో ఏ ఆపద వచ్చినా మీ ముందు ఉంటా అధైర్య పడొద్దు ధైర్యంగా ఉండాలని హామీఇచ్చారు. ఈకార్యక్రమంలోఎండి. మోయిన్. సింహాద్రి. నవీన్. శ్రీను. నరసింహ. అశోక్. సురేష్. నేనావత్ మల్లేష్. ఆంజనేయులు. లక్ష్మణ్. తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల జయంతోత్సవ ఆహ్వాన పత్రిక అందజేత




**ఇల్లంతకుంట ఏప్రిల్ 26 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర జరిగే మహనీయుల జయంతోత్సవ సమావేశానికి హాజరుకావాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్ వారికి జిల్లా కార్యాలయంలో శనివారం రోజున మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు.బహుజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.అనంతరం ఎస్సీ కార్పొరేషన్ ఈడీ స్వప్న,బీసీ మహాసభ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు కునబోయిన బాలరాజు,పెద్దలింగాపూర్ మాజీ సర్పంచ్ గొడిశెల జితేందర్ గౌడ్,బోయ వాల్మీకి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మిసరగండ్ల అనిల్ కుమార్,మండల ముదిరాజ్ అధ్యక్షులు ఎలవేణి రమేష్ కు వీరందరికీ మర్యాదపూర్వకంగా కలిసి కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు.ఈ కార్యక్రమంలో జయంతోత్సవ కమిటీ కన్వీనర్ సావనపెల్లి రాకేష్,ప్రజా సంఘాల జిల్లా నాయకులు తీపిరెడ్డి తిరుపతి రెడ్డి,దళిత సంఘాల నాయకులు సావనపెల్లి శంకర్,మచ్చ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కెకె మహేందర్ రెడ్డి పరమర్శ



**గంభీరావుపేట ఏప్రిల్ 26 మన వార్త ప్రతినిధి**

గంభీరావుపేట (మం) లో సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి గంభీరావుపేట మండల కేంద్రంలో ఈ మధ్యనే అకాల మరణం చెందిన రోడ్డ రేణుక, యుండి జావీద్, దమ్మన్నపేటకు చెందిన జనగామ పుష్ప,లు దురదృష్టవశాత్తూ మరణించగా వారికి ఆత్మ శాంతించాలని మరియు వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ పలువురిని పరామర్శించారు,ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు యండి హమీద్, జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మిరి శెట్టి తిరుపతి, బీసీ సంక్షేమ అధికార ప్రతినిధి పర్శ హన్మండ్లు, ఏఎంసి వైస్ చైర్మన్, పాతూరి అంజిరెడ్డి, పాక్స్ డైరెక్టర్ మల్యాల రాజ్విర్, పార్టీ సోషల్ మీడియా శంకర్, మండల బీసీ సెల్ అధ్యక్షులు గుర్రం రాజు గౌడ్, యూత్ అధ్యక్షులు గంగి స్వామి, వివిధ గ్రామాల శాఖ అధ్యక్షులు కాశ శ్రీనివాస్, కూడెల్లి లక్ష్మణ్, మేడ భాస్కర్, మాజీ సర్పంచ్ అక్క పెల్లి బాలయ్య, బిసి యువ నాయకులు దేశెట్టి రాజశేఖర్, పార్టీ సీనియర్ నాయకులు లచ్చయ్య, జంగం రాజులు, తాజోద్దీన్, ఎల్లారెడ్డి, బంటు ప్రసాద్,భూదయ్య, గణేష్, అంజయ్య, మరియు తదితరులు పాల్గొన్నారు,

# అచ్చంపేట ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన రిపోర్టర్స్



**ఏప్రిల్ 26 మన వార్త ప్రతినిధి**

హైదరాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఈరోజు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్.వంశీకృష్ణనుమర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలు ఇచ్చి శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఆయన త్వరగా కోలుకోవాలని ఆయన సేవలు అచ్చంపేట నియోజకవర్గ ప్రజలకు మరెన్నో చేయాలని మనస్పూర్తిగా కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆమీర్. ఇబ్రహీం.ముజాహిద్. మహబూబ్ పాషా. హబీబ్ తదితరులు ఉన్నారు

# కెమిస్ట్రీ విద్యార్థులకు ఉద్యోగ ఇంటర్వ్యూలు



**గంభీరావుపేట ఏప్రిల్ 26 మన వార్త ప్రతినిధి**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల 2025న ఎం ఎస్ ఎన్ఫార్మాసిటికల్ కంపెనీ బిక్నూర్ వారి ఆధ్వర్యంలో, ద్యోగ ఇంటర్వ్యూ కార్యక్రమముగలదని ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలియజేశారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 29 -4 -2025న జరిగే ఇంటర్వ్యూకు బీఎస్సీ కెమిస్ట్రీ సబ్జెక్టు కలిగి ఉండి 2021 నుండి ప్రస్తుతం చదువుతున్న 2024-2025 బీఎస్సీ ఫైనల్ ఇయర్విద్యార్థులు అర్హులని తెలిపారు. అదేవిధంగా ఈ ఇంటర్వ్యూకు సెలెక్ట్ అయిన వారిని జూనియర్ ఎగ్జిక్యూటివ్ అని పిలుస్తూ, సంవత్సరానికి రెండు లక్షల పదివేలు నుండి రెండు లక్షల 50 వేల వరకు శాలరీపాటు ఇతర అలవెన్సులు కూడా ఉంటాయని తెలిపారు. ఇట్టి ఇంటర్వ్యూకు హాజరయ్యేవారు.బయోడేటా ఫామ్,ఉద్యోగ అర్హతల సర్టిఫికెట్లు,పాన్ కార్డ్,ఆధార్ కార్డ్,రెండు పాస్పోర్ట్ సైజ్ ఫొటోస్, మూడు సెట్ల జిరాక్స్ కాపీలతో హాజరై ఇంటర్వ్యూను విజయవంతం చేయగలరని మీ భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని తెలిపారు.మరిన్ని వివరాల కోసం 8328383285. డిపార్ట్మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ లెక్చరర్ వి. వాణి మేడం ని సంప్రదించాలని కోరారు.

# ఓవర్సీస్ బీజేపీ యూకే శాంతియుత నిరసన




**ఇల్లంతకుంట ఏప్రిల్ 26 (మన వార్త ప్రతినిధి):**

దక్షిణ కాశ్మీర్‌లోని పహాల్గాంలో హిందువులపై జరిగిన దారుణమైన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తూ,ఓవర్సీస్ బీజేపీ యునైటెడ్ కింగ్డమ్ కోర్ కమిటీ సభ్యులు లండన్‌లోని పాకిస్తాన్ హై కమిషన్ ఎదుట శాంతియుత నిరసన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖ సభ్యులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఓవర్సీస్ బీజేపీ యూకే కోర్ కమిటీ సభ్యులు శ్రీ సచిందర్ రెడ్డి(గాలిపల్లి వాస్తవ్యులు) మాట్లాడుతూ,ప్రపంచం మొత్తం ఉగ్రవాదాన్ని తీవ్రంగా నిరసిస్తూ ఉన్నా,కొంతమంది మత చాందసవాదులు మరియు సెక్యులరిజం పేరుతో ముసుగు ధరించిన మేధావులు హిందువులపై జరిగిన దాడుల విషయంలో మౌనంగా ఉంటున్నారు.అదే దాడి ముస్లింలపై జరిగి ఉండి ఉంటే,దేశం మొత్తం దద్దరిల్లిపోయేది.పహల్గాంలో జరిగిన ఈ హత్యాకాండ అనేది మత ఉగ్రవాదానికి మరో సాక్ష్యం,అని ఆవేదన వ్యక్తం చేశారు.అలాగే,శ్రీ సచిందర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశం ప్రధానిగా నరేంద్ర మోడీ గారి దూరదృష్టి నాయకత్వం లో ఉన్నది.దేశ భద్రతను ధృడపరిచేందుకు భారత ఆర్మీ ఎప్పుడూ సిద్ధంగా ఉంది.ఉగ్రదాడి చేసిన వారిని శిక్షించటంలో ఎలాంటి కోత ఉండదని మేము నమ్ముతున్నాము.అంతర్గతంగా పాకిస్తాన్ కు మద్దతు తెలిపే ద్రోహులను కూడా ఉగ్రవాదులుగా గుర్తించి దేశం నుంచి బహిష్కరించాలని భారత ప్రభుత్వాన్ని కోరుతున్నాము,అని స్పష్టం చేశారు.ప్రధాని మోడీ నాయకత్వం లో భారత్ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ,ఆర్టికల్ 370 రద్దు,త్రిపుల్ తలాక్ రద్దు,వక్ఫ్ సవరణ చట్టం వంటి అనేక చారిత్రక నిర్ణయాలతో దేశం శాశ్వత మార్గంలో ముందుకు వెళ్తోందని కూడా సభలో ప్రస్తావించారు. దీనిని జీర్ణించుకోలేని పాకిస్తాన్ మద్దతుదారులు ఉగ్రదాడులకు పాల్పడుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఓవర్సీస్ బీజేపీ యూకే నాయకులు కాటిపల్లి గుండా షణ్ముఖ్,వాస భారత్,వివేకవర్ధన్ రెడ్డి,కాందాటి యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఖ్వేద్వాది కొతఖిగూడ్వం జ్లాక్టెక్టూ క్చ వితి ప్వతాన్ని చీందజ;ఱు ఖీహొత కజ్యూనిణ్టు దీర్టీ



**(సిపిఐ )జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఎస్.కెసాబీర్ పాషా**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 26 ( మన వార్తా ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్లో నూతనంగా ఏర్పాటు అయినా కొత్తగూడెం కార్పొరేషన్ లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని మరి కొంతకాలం పని కల్పించాలిమునిసిపల్ ప్రాంతాలలో పేదరిక నిర్మూలన మిషన్ (మెప్మా) ద్వారా యువతకు, పేదలకు పాల్పంచ పట్టణాలతో పాటు సుజాతనగర్ మండలంలోని ఏడు గ్రామపంచాయతీలు సుజాతనగర్,నాయకులగూడెం, కోమటిపల్లి, నిమ్మలగూడెం లక్ష్మీదేవి పల్లి,మంగపేట, నరసింహ సాగర్ గ్రామపంచాయతీలను కలుపుతూ ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగింది.పెండింగ్ లో ఉన్న ఉపాధి హామీ కూలీల డబ్బులను తక్షణమే చెల్లించాలి.పారిశ్రామికంగా ఈ ప్రాంతం అభివృద్ధి చేయడం కోసం ఉద్యోగ ఉపాధి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటు చేసిన గ్రామాలలో నిధులు మంజూరు చేసి ఉపాధి కల్పించాలి.ఉపాధి హామీ కూలీలతో కలిసి పలు సమస్యలపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది

# తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేత



**కమలాపూర్ ఏప్రిల్ 26(మన వార్త ప్రతినిధి ఏలిమి రాజు)**

తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ( టీజేయు) కమలాపూర్ మండల ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మన ప్రగతి దిన పత్రిక రిపోర్టర్ పెండెం రాజేంద్ర ప్రసాద్ కి మాతృవియోగం జరిగింది. ఈ సందర్బంగా టీజేయు సభ్యులు పరామర్శించారు. ఈ సందర్బంగా ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు డా,, మౌటం కుమారస్వామి మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ప్రెస్ క్లబ్ లో ఎవరికి ఆపద వచ్చినా అందుబాటులో ఉంటామని ఆయన అన్నారు. మన ప్రగతి రిపోర్టర్ రాజేంద్రప్రసాద్ కి మాతృ వియోగం జరగడం బాధాకరమని ఆమె ఆత్మకి శాంతి కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని రాజేంద్ర ప్రసాద్ కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమం లో కమలాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పెర్క రమాకాంత్ ఉపాధ్యక్షులు పుల్ల రాజేష్,తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల నాగరాజు కార్యదర్శి వెంగళ విజయ్, సహాయ కార్యదర్శి జూపాక విక్రం, మండల సహాయ కార్యదర్శి ఎం, డీ. సందాని, సహాయ కార్యదర్శి పుల్ల సందీప్, సభ్యులు ఎర్రం రంజిత్,కుమ్మరి ప్రకాష్,ఏలిమి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ధరణితో కానీ..భూ సమస్యలు భూ భారతి ద్వారా పరిష్కారం




**-భూమి కొనాలన్నా..అమ్మాలన్న భూ భారతి పోర్టల్ ద్వారా నేరుగా భూమి విలువలు తెలుసుకోవచ్చు...**
**-ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య...**
**యాదాద్రి భువనగిరి జిల్లా ఎప్రిల్ / 26 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ధరణి వల్ల కాని భూ సమస్యలు– భూభారతి (కొత్త ఆర్ఓఆర్ ) చట్టం ద్వారా పరిష్కారం. భూ సమస్యలు ఇకపై గ్రామాలలోనే రెవెన్యూ యంత్రాంగమే పరిష్కరిస్తుంది. ఇకపై భూమి కొనాలన్నా , అమ్మాలన్న భూ భారతి పోర్టల్ ద్వారా నేరుగా భూమి విలువలు తెలుసుకోవచ్చని ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఆయిలయ్య అన్నారు. శనివారం రోజు ఆలేరు , గుండాల కేంద్రాలలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భూ భారతి అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ హనుమంతరావు , రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి లతో కలిసి భూభారతి అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య మాట్లాడుతూ ధరణి లోపాలకు భూ భారతి చట్టం భూ సమస్యలకు చెక్ పెట్ట నున్నదన్నారు. దరఖాస్తు చేసుకున్న సాదాబైనామా కు మోక్షం కలగనున్నదన్నారు. ధరణిలో తప్పుగా నమోదైన వివరాలు సవరించుకునే విధంగా ప్రభుత్వం భూ భారతి ఆర్.ఓ.ఆర్ చట్టం రూపొందించిందని , నిర్ణీత కాల వ్యవధి అనంతరం రిజిస్ట్రేషన్ , మ్యూటేషన్ చేసే సమయంలో భూమికి సంబంధించిన సర్వే మ్యాప్ కూడా పాస్ పుస్తకాలలో నమోదు చేయడం జరుగుతుంది.తాసిల్దార్ పరిధిలో పరిష్కారం కాకపోతే కలెక్టర్ స్థాయిలో పరిష్కరిస్తామని , కలెక్టర్ స్థాయిలో పరిష్కారం కాకపోతే సీసీఎల్ఏ ద్వారా పరిష్కరించు కోవచ్చు అన్నారు. పేద ప్రజలు కోర్టుని ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోకుండా ఉండేందుకు , ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఉండాలన్న ఉద్దేశ్యంతో ఉచితంగా ప్రభుత్వమే మీ తరుపున ఒక న్యాయవాదిని పెట్టి కోర్టులో న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటుందన్నారు. దీనికి ప్రతి ఒక్కరు ప్రభుత్వానికి అభినందనలు తెలపాల్సిన అవసరం ఉన్నదన్నారు. ఇకపై భూముల సర్వే నెంబర్లు నమోదు చేయడమే కాకుండా , సర్వేయర్ తో హద్దులు ఏర్పాటు చేయించి మ్యాపులతో సహా భూ రికార్డులలో నమోదు చేస్తూ , కంప్యూటరీకరణ చేస్తామని , భూ భద్రత కై ప్రతి సంవత్సరం డిసెంబర్ మాసంలో సంబంధిత భూ రికార్డులను భద్ర పరుస్తామన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలను రెవెన్యూ అధికారులు పరిష్కరించి భూ సమస్య లేని జిల్లాగా జిల్లా యంత్రాంగం పట్టుధలతో పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి , మండల స్పెషల్ అధికారి గోపాల్ , సంబందిత అధికారులు , ప్రజాప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారికి నివాళులు..



**-కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బడుగు లింగం..**
**ఇల్లంతకుంట ఏప్రిల్ 26 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**

జమ్ము కాశ్మీర్ పహాల్గామ్ లో జరిగిన ఉగ్రదాడిని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బడుగు లింగం తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఉగ్రదాడిలో మరణించిన వారికి ఘనంగా నివాళులర్పిస్తూ బాధిత కుటుంబాలను క్షేత్రగాత్రాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని కోరారు.బడుగు లింగం మాట్లాడుతూ ఈ ప్రపంచ దేశంలో అనేక కులాలు,మతాలు,దేశానికి వచ్చే సరికి మాత్రం అందరం భారతీయులమన్నారు.ఇంటలిజెన్స్ వైఫల్యంగానే పాకిస్తాన్ తీవ్రవాదులు జమ్ము కాశ్మీర్ పై విరుచుకుపడి అమాయకులైన యాత్రికులను కాల్చి చంపడం దారుణమని అన్నారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఇంటలిజెన్స్ ని పటిష్టపరిచి ఇలాంటివి పునరుత్వం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

# జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన వేములవాడ బార్ అసోసియేషన్ కార్యవర్గం



**వేములవాడ ఏప్రిల్ 26 ( మన వార్త ప్రతినిధి దెబ్బటి ప్రవీణ్)**

జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన నీరజ ను వేములవాడ బార్ అసోసియేషన్ కార్యవర్గం శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందించి రాజన్న ప్రసాదాన్ని అందించడం జరిగింది.. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుండ రవి, ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, సభ్యులు నాగుల సంపత్ కుమార్, పంపరి శంకరయ్య, గుజ్జే మనోహర్, కనికరపు శ్రీనివాస్, కనపర్తి రాజశేఖర్, జక్కుల పద్మ, బూర సరిత, ఉన్నారు.

## ఉగ్ర దాడికి నిరసనగా దస్తావేజు లేఖరుల కార్యాలయాలు బంద్



**వేములవాడ -ఏప్రిల్ 26 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**

పహల్గాం ఉగ్ర దాడిని నిరసిస్తూ వేములవాడ దస్తావేజు లేఖరులు శనివారం రోజున ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారికి శ్రద్ధాంజలి ఘటించి తమ విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా దస్తావేజు లేఖరుల అధ్యక్షులు చేట్టిపల్లి మల్లారెడ్డి మాట్లాడుతూ అమాయకులైన టూరిస్టులను అత్యంత దారుణంగా చంపడం దుర్మార్గమైన చర్య అని భారతదేశంలో టెర్రరిజానికి తావు లేదని ఇటువంటి ముష్కరులకు కేంద్ర ప్రభుత్వం తగిన విధంగా బుద్ధి చెప్పాలని మన దేశంలో ఇటువంటి సంఘటనలు మరో మారు జరగకుండా కేంద్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ ని అణచివేయాలని భారతీయుల రక్షణకు ప్రతి ఒక్కరం ఐకమత్యంగా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మచ్చ కిషన్, రాజయ్య, కల్లపెల్లి శేఖర్, లింగాల సుదర్శన్, పంపరి నాగరాజు, ఎర్రం సంతోష్ , క్రాంతి,భరత్, జలంధర్, సృజన్, వినయ్, మహేష్, తదితరులు దస్తవీలేఖరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ రజోత్సవ సభకు గులాబీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలి



**-బిఆర్ఎస్ పార్టీ వేములవాడ అర్బన్ మండలం యువజన నాయకులు కొమిరె వెంకట సాయి..**

**వేములవాడ ఏప్రిల్ 26 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్)**

వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజోత్సవ సభకు ఉద్యమ స్ఫూర్తితో,ప్రజలు, గులాబీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ అర్బన్ మండలం యువజన నాయకులు కొమిరె వెంకట సాయి గౌడ్ అన్నారు. శనివారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేసిందన్నారు.

## మృతి చెందిన పర్యాటకులకు శ్రద్ధాంజలి



**మల్యాల. ఏప్రిల్ 26.మన వార్త ప్రతినిధి. రమేష్**

పహల్గాంలో ఉగ్రవాదుల తూటాలకు బలైన పర్యటకులకు మల్యాల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంగడి బజార్లో కొవ్వొత్తులతో నివాళులర్పించారు. జోహార్ అమరవీరులకు అని నినదీస్తూ అంజలి ఘటించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఈ సందర్భంగా ప్రార్థించారు. నివాళులు అర్పించిన వారిలో మాజీ జెడ్పిటిసి దారం ఆదిరెడ్డి, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కటకం వినయ్, కోరిపు వెంకటేష్, శనిగరపు తిరుపతి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎన్ సీ సంతోష్ కుమారుడు,కూతురు



**-నిరుపేద యువకునికి ఆర్థిక సహాయం అందించిన చిన్నారులు..**

**గజ్వేల్ ఏప్రిల్ 26( మన వార్త ప్రతినిధి జీ మురళి)**

నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి గొప్ప మనసు చాటుకున్న సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్ కుమారుడు సాయి శ్రేయాస్,కూతురు శ్రీనిత,వివరాల్లోకి వెళితే శనివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో నిరుపేద కుటుంబానికి చెందిన బత్తిని రాము గతంలో గడా కార్యాలయంలో ఆఫీస్ బాయ్ గా 10సంవత్సరాలు పని చేశాడు,ఇప్పుడు కొత్త ప్రభుత్వంలో గడా కార్యాలయం లేకపోవడంతో ఉద్యోగం కోల్పోయి, నిస్సహాస స్థితిలో కుటుంబ పోషణ భారంగా మారి సహాయం కోసం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళి ఇంటికి వెళ్లగా,తన దీన గాథ ఎన్ సీ రాజమౌళి తనయుడు ఎన్ సీ సంతోష్ కు వివరిస్తున్న సమయంలో ఎన్ సీ సంతోష్ కుమారుడు కూతురు దాచుకున్న కిట్టి బ్యాంక్ లోని డబ్బులు. బి ఆర్ ఎస్ రజితోత్సవ సభ ఖర్చుల నిమిత్తం బిఆర్ఎస్ నాయకులకు అందించాలని దాచిన 2190 రూపాయలు బత్తిని రాముకు అందజేసి గొప్ప మనసు చాటుకున్నారు ఈ సందర్భంగా యువ నాయకుడు ఎన్ సీ సంతోష్ మాట్లాడుతూ బి ఆర్ ఎస్ ప్రభుత్వం హయాంలో గడ ఆఫీసులో ఆఫీస్ బాయ్ గా పని చేసిన బత్తిని రాము కుటుంబం సంతోషంగా ఉండేదాని కానీ ఇప్పుడు ఉద్యోగం కోల్పోయి బతుకు భారంగా మారి కిరాయి ఇంటిలో భార్య బిడ్డలని పోషించే స్థితిలో లేకపోవడం వారి మామయ్య హాస్పిటల్ లో ఉండడం చాలా దుర్భర పరిస్థితిలో ఉన్న రాముకు మానవతా వాదులు అండగా ఉండాలని కోరారు,త్వరలో ఎఫ్ ఎఫ్ యు మిత్రబృందం ద్వారా సహాయం అందిస్తామని అలాగే గవర్నమెంట్ ఆఫీస్ లొ ఔట్ సోర్సింగ్ ద్వారా తన గత అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని ఏదైనా ఉద్యోగం కల్పిస్తే తన జీవితం సాఫీగా సాగే అవకాశం ఉందని అన్నారు.

## ఉగ్రదాడిలో మృతి చెందిన పర్యాటకులకు ఘన నివాళి



**ఇల్లంతకుంట ఏప్రిల్ 26 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు):**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ గ్రామంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో జమ్ము కశ్మీర్ లోని పహాల్గామ్ లో ఉగ్రవాదుల దుశ్చర్యలో ప్రాణాలు పోగొట్టుకున్న అమరుల ఆత్మలకు శాంతి చేకూరాలనీ రాజకీయాలకు అతీతంగా అంబేద్కర్ చౌరస్తా వద్ద కొవ్వొత్తుల వెలిగించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు పసుల నరేష్,నాయకులు గన్నెరం నర్సయ్య,పసుల బాలరాజు,రామంచ లచ్చయ్య,జనగాం శ్రీను,శ్రావణపల్లి ప్రవీణ్,బట్టు అనిల్,చిట్యాల సంజిత్,శనిగరం అనిల్,శ్రావణపల్లి జాన్,మెట్ల వేణు యువకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలి



**-బిఆర్ఎస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం నాయకుడు బండారి ప్రశాంత్...**

**హుజురాబాద్,ఏప్రిల్ 26( మన వార్త ప్రతినిధి):**

ఉమ్మడి వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో నేడు జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ బారి బహిరంగ సభను విజయవంతం చేయడానికి యువత పెద్దఎత్తున తరలిరావాలని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యూత్ నాయకులు బండారి ప్రశాంత్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని యువత సభ విజయవంతం చేయడానికి ప్రత్యేక కార్యచరణతో పనిచేస్తుందన్నారు. రజతోత్సవ బహిరంగ సభకు అన్ని నియోజకవర్గాల కంటే హుజూరాబాద్ నుంచే అత్యధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనాలని, ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను ఈ సభ ద్వారా చాటి చెప్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు న్యాయం జరగట్లేదన్నారు. కేసీఆర్ కంటికి రెప్పలా కాపాడిన రైతులను ఈ ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి ప్రజలు గుణపాఠం చెబతారని, బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టుతారని,మళ్ళీ అధికారం లోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## గ్రామపంచాయతీ కార్మిక కుటుంబానికి ఆర్థిక సాహాయం



**జమ్మికుంట, ఏప్రిల్ 25( మన వార్త ప్రతినిధి):**

గ్రామపంచాయతీ కార్మిక కుటుంబానికి సీ ఐ టి యూ 10 పదివేల రూపాయల ఆర్థిక సాహాయాన్ని అందించారు. జమ్మికుంట మండలం తనుగుల గ్రామపంచాయతీలో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్ పైడిపల్లి సమ్మయ్య తల్లి మృతి చెందగా శనివారం ఆయన ఇంటికి సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ మరియు మండల గ్రామ పంచాయతీ యూనియన్ నాయకులు కార్మిక కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. జమ్మికుంట మండల యూనియన్ సహకారంతో యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఏండిగా రవీందర్రావు, లద్దనూరు కుమార్ మరియు కమిటీ సభ్యులు కోశాధికారి, మేక మల్ల రాము, సమ్మయ్య కు పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పేరుగు అశోక్, ఆసాల సారయ్య, కమిటీ సభ్యులు, రాచపల్లి మొగిలి, రవి, భద్రయ్య, సంపత్, సతీష్, ఓదెలు, తదితరులు పాల్గొన్నారు.

## కాశ్మీర్ ఉగ్రదాడి మృతులకు ప్రైవేటు టీచర్స్ లెక్చరర్ల నివాళి




**జమ్మికుంట, ఏప్రిల్26 ( మన వార్త ప్రతినిధి):**

జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రవాదుల దాడి కి నిరసనగా తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీ చౌరస్తా నుండి బస్ స్టాండ్ వరకు శాంతియుత కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రహమాన్ ఖాన్ మాట్లాడుతూ అమాయక పౌరులపై జరిగిన ఈ దాడులు బాధాకరమని, సమాజానికి ఎంతో నష్టం కలిగిస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి దుఃఖంలో పాలుపంచుకుంటున్నామని చెప్పారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా దేశాభివృద్ధికి,మానవత్వానికి వ్యతిరేకమని స్పష్టం చేశారు. మత విద్వేషాలను రెచ్చగొట్టే వారిని గుర్తించి చట్టపరంగా కఠినంగా శిక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శాంతియుత వాతావరణం నెలకొల్పడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబాలకు ఈ కష్ట సమయంలో ధైర్యాన్ని ఇవ్వాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నామన్నారు. అనంతరం జగన్ మాట్లాడుతూ ఉగ్రవాదానికి వ్యతిరేకంగాగ్ అందరూ కలిసి పోరాడాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. జమ్ము కశ్మీర్? పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని పిరికిపంద చర్యగా అభివర్ణించారు. ఈ దాడితో భారత దేశం అంతా ఒక్కసారిగా ఉలిక్కి పడిందన్నారు.. పహల్గాం సమీపంలోని బైసరన్ లోయలో ఉగ్రవాదులు పర్యాటకులపై పాశవికంగా దాడి చేశారు. తీవ్ర దిగ్భ్రాంతికి లోనవుతు ఉగ్రదాడిలో మరణించిన వారికి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రహమాన్ ఖాన్, ప్రధాన కార్యదర్శి పోలు రాజశేఖర్, ఉపాధ్యక్షులు శ్రీధర్ రెడ్డి,సతీష్,రాజేందర్, కార్యవర్గ సభ్యులు ధనంజయ్, రాజేష్, రామాచారి, జగన్,రాజు,కిషన్, అంజిబాబు,శ్రీనివాస్,స్వర్ణలత,రజిత,రోషిని, నిర్మల, దొరబాబు, ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల దాడిలో అమరులైన వారికి బీసీ సంఘం ఆధ్వర్యంలో నివాళులు




**కరీంనగర్,ఏప్రిల్ 26( మన వార్త ప్రతినిధి):**

కాశ్మీర్ పహాల్గం లో భారతీయులపై జరిగిన ఉగ్రవాదుల దాడికి నిరసనగా దాడిలో చనిపోయిన వారి ఆత్మ శాంతించాలని బీసీ సంక్షేమ మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో కరీంనగర్ లో కొవ్వొత్తుల తో నివాళులు అర్పించారు. శనివారం సాయంత్రం కరీంనగర్ లోని మహాత్మా జ్యోతి బా పూలే మైదానంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కొవత్తులతో నివాళుల కార్యక్రమంలో కరీంనగర్ ఆర్డీఓ మహేశ్వర్ , తహశీల్దార్ నరేంద్ర బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్ , రాష్ట్ర కార్యదర్శి కోడూరి పరశురాం గౌడ్ లు పాల్గొని నివాళులు అర్పించారు. అనంతరం ఆర్డీఓ మహేశ్వర్ మాట్లాడుతూ నిరాయుదులైన పర్యాటకుల పై ఉగ్రవాదులు దాడి చేసి చంపడం హేయమైన చర్య అని అన్నారు. ఈ దాడిని దేశంలోని ప్రజలందరూ ముక్తకంఠం తో ఖండించాల్సిన విషయమని అన్నారు. భారతీయులపై పాకిస్తాన్ ఉగ్రవాదులు దాడి చేయడం అత్యంత బాధాకరమని చనిపోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని ప్రభుత్వం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని, తీవ్రవాదులను అత్యంత కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మాచర్ల అంజయ్య గౌడ్ , నాయబ్ తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి , గిర్దావార్ పట్టేంశ్రీనివాస్ , జిల్లా ఉపాధ్యక్షుడు ఎడ్ల సురేందర్ , మంతెన కిరణ్ , దుంపటపల్లి మురళి , మహిళా సంఘం అధ్యక్షురాలు గంగిపెల్లి అరుణ , యువజన సంఘం జిల్లా కార్యదర్శి శీలం అజయ్ కుమార్, జిల్లా నాయకులు ఆకుల సురేష్, తాళ్ళపెల్లి శ్రీనివాస్ గౌడ్, వాయిల రాజకుమార్ , సాయిరి శరత్ కుమార్ , పురుషోత్తం ఆశిష్ గౌడ్, పి.శ్రీనివాస్, రఘు మరియు అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.